


మహిమ
# శబ్దం
...శబ్దము వచ్చిన తరువాత
యేసు మాత్రమే అగపడెను
- లూకా 9:36
ఆధ్యాత్మిక వారపత్రిక
RNI No. APTEL/2007/20130
Postal Regd. No. H/RMY/61/2023-25
Despatch Head Post Office, RJY
www.mahimasabdam.com
mahimasabdam.tv@gmail.com
Post Box No.3, SriRamNagar Post, RJY-5

సంపుటి : 20 సంచిక : 07 ఎడిటర్ : జి.ఎన్.రావు, 9390209376 శుక్రవారం, మే 3 - 9, 2024 వెల : నెలలో పక్షమునకు రూ. 25/- పేజీలు : 8

# అనాది క్రీస్తు


మానవ చరిత్ర యొక్క ఏకైక సమస్యయైనను లేక దాని సౌభాగ్యమైనను యేసు క్రీస్తే! రెండువేల సంవత్సరాలుగా ఈ మహాత్ముని అర్థం చేసుకోడానికని మానవ ప్రపంచం ప్రయత్నం చేస్తూవుంది. కాని ఈ పుత్తమోత్తమ రహస్యం సంపూర్తిగా అవగతం కాలేదు. ఈ ప్రభువును క్రైస్తవేతర ప్రపంచం ఎంత అపార్థము చేసుకొన్నదో దాదాపు అంతమట్టుకు క్రైస్తవ ప్రపంచం కూడా అదే పని చేసింది. సత్యానికి ప్రతిరూపముగా వెలసినవానిని సంఘసంస్కర్తగా మాత్రం చిత్రించుకొన్నాము. రక్షకునిగా అరుదెంచిన వానిని మన సదుపాయాల సంరక్షకునిగా మలచుకొన్నాము. మానవ సమస్యలన్నిటికి దేవుని జవాబుగా అవతరించినవానిని ఒక సమస్యగా రూపించుకొన్నాము. నిత్యజీవ స్రంతిగా ప్రత్యక్షుడైన వానిని మతమనే ఒక కొలనుగా నిర్మించుకొన్నాము. ఆ కారణం చేతనే క్రైస్తవ సంఘాలు సాహసోపేతంగా యేసు క్రీస్తును అనుసరించలేక పోతున్నాయి.

"ఇతడు ఏలాటివాడో" అన్న ప్రశ్న శిష్యులనెంత విభ్రమింపజేసిందో "ఇతడెవడు" అనే ప్రశ్న లోకాన్ని అంత కలవరపర్చింది. "నీవెవడవని చెప్పుకొనుచున్నావు?" (యోహాను 8:53) అని యూదులు యేసును ప్రశ్నించారు. సెన్‌హెడ్రీము సభలో యేసునకు తీర్పు తీరుస్తూ "శ్రీ భగవంతుని కుమారుడవైన క్రీస్తువు నీవేనా?" (మార్కు 14:61) అని ప్రధాన యాజకుడు యేసును నిలదీసి అడిగాడు. "ఔను నేనే" అని యేసు నిక్కచ్చిగా చెప్పేసరికి మతాధికారి రౌద్రరూపముదాల్చి బట్టలు చింపుకొని యేసునకు మరణశిక్ష విధించాడు. మరునాటి ఉదయము రోమా రాష్ట్రపతి. తన న్యాయమందిరంలో యేసును విమర్శిస్తూ ఆయన మూర్తిమహత్తును అర్థం చేసుకోలేక జన సమూహమును చూచి "క్రీస్తు అనబడిన యేసును నేనేమి చేతును" (మత్తయి 27:22) అని ప్రశ్నించాడు. ఈ విధంగా ఆయన శిష్యులుగాని, సామాన్య ప్రజానీకం గాని, మత పీఠాధిపతులుగాని, రాజకీయవాదులు యేసుక్రీస్తును క్షుణ్ణంగా అర్థం చేసుకోలేకపోయారు. ఇంతకీ నజోరీయుడైన యీ యేసు ఎవరు?

**చరిత్రకు పూర్వమందుండిన వాడు :**

తానెవరో మబ్బులేని మాటల్లో యేసు చెప్పాడు. "అబ్రహాము లేనప్పుడు నేను వున్నాను" (యోహాను 8:58) అని ఉద్ఘాటించాడు. ఇట్టి మాటలు అయితే దేవుడే చెప్పాలి లేదా మతి భ్రమించిన వాడైనా చెప్పాలి. యేసు తన చెప్పుచేతల్లో యెక్కడైనా యెప్పుడైనా మతి చెదిరిన వాని వలె అగుపించలేదు. ఊరేగింపులోని ఉద్రేకం చేత తాను పాపుల రక్షకుడన్న సంగతి మరచిపోక యెరుషలేమును చూచి యేడ్చాడు. సిలువపై వాటిల్లిన మహావేదనలో ఉన్మత్తుడుకాక తన శత్రువుల కొరకై శాంతియుతంగా ప్రార్థన చేశాడు. అల్లాంటి. **(తరువాయి 2వ పేజీలో)**

**ఆదియందు వాక్యముండెను,**
**వాక్యము దేవునియొద్ద ఉండెను,**
**వాక్యము దేవుడై యుండెను**
యోహాను 1:1



# వాక్యమైఉన్న దేవుడు

యేసుక్రీస్తు ప్రభువే దేవుని వాక్యము. ఈ దేవుని వాక్యము (Word of God) అను పదము గ్రీకు భాషలో లోగోస్ (Logos) మరియు రేమా (Rhema) అను రెండు పదములుగా ఆయా సమయములలో వాడిరి. ఈ రెండు పదముల యొక్క అర్థము దేవుని వాక్యమే గాని ఆయా పరిస్థితులలో భావము వేరుగా నుండును. "లోగోస్" అనగా యేసుక్రీస్తు నందున్న దైవత్వముతో కూడిన జీవపు మాటలు (Logos Refers Principally to the total Inspired Word of God) అనగా వాక్యమైయున్న క్రీస్తు ప్రభువు.

1. ఆదియందు వాక్యము (లోగోస్) ఉండెను. వాక్యము (లోగోస్) దేవుని యొద్ద ఉండెను. వాక్యము (లోగోస్) దేవుడైయుండెను (యోహాను 1:1).
2. విత్తువాని గూర్చిన ఉపమానములో ప్రభువు చెప్పిన ఉపమాన భావమేమనగా విత్తనము దేవుని వాక్యము (లోగోస్ ) (లూకా 8:11).
3. ఫిలిప్పీయులకు పౌలు వ్రాయుచూ "అట్టి జనము మద్యను మీరు జీవ వాక్యము (లోగోస్)ను చేత పట్టుకొని లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు" (ఫిలిప్పీ 2:16).
4. దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యము (లోగోస్)ను సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము (2తిమోతి 2:15).
5. దేవుని వాక్యము (లోగోస్) సజీవమై బలము గలదై... (హెబ్రీ 4:12).
6. "మీరు శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యము (GAN) మూలముగా పుట్టింపబడిన వారు (1పేతురు 1:23).

రేమా (Rhema) అనగా మనము ఉచ్చారణ చేసిన లేదా ధ్యానించిన దేవుని వాక్యము పరిశుద్ధాత్ముని పర్యవేక్షణలో పరిస్థితులకు అన్వయింపబడి తగు రీతిలో మనకు దిశా నిర్దశికము చేయుట అని చెప్పవచ్చును **(తరువాయి 6వ పేజీలో)**



# అనాది క్రీస్తు



**(1వ పేజీ తరువాయి)** ప్రభువు "అబ్రహాము లేనప్పుడు నేను వున్నాను" అని చెబితే అవి మతిభ్రమించిన వెర్రిమాటలు కావు; అవి దేవుని మహా సత్యవాక్కులు. అబ్రహాము యూదుల చరిత్రకు మూలపురుషుడు. వారి చరిత్రకు పూర్వమే ఆయన వున్నాడు. ఒక మానవుడు తన పుట్టుక పూర్వస్థితి ఎరుగుట ఇదే మొదటిసారి. అంతమాత్రమే కాకుండ సర్వకాలానికి తాను సమకాలికుడన్న విషయాన్ని "ఉన్నాను" అను మాటద్వారా తెలియజేశాడు.

మున్ను మోషేకు తన పేరు తెలియజేస్తు తన తత్వమే తన పేరని "ఉన్నవాడను", అని దేవుడు తన నామాన్ని ప్రత్యక్షం చేశాడు. అదే పేరును యేసు తన పేరుగా చెప్పడంలో తాను దేవుడనన్న సంగతి అపార్థాతీతమైన మాటలో ప్రకటించాడు. తాను యీ లోకంలో గడిపిన అఖరిరాత్రి ఒక మహాప్రార్థన చేసి తండ్రితో యిలా అన్నాడు "చేయుటకు నీవు నాకిచ్చిన పని సంపూర్తిగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమపరచితిని. తండ్రీ! లోకము పుట్టుక మునుపు నీ యొద్ద ఏ మహిమ యెండెనో ఆ మహిమతో యిప్పుడు నీ యొద్ద మహిమ పరుచుము" (యోహాను 17:4,5). ఈ ప్రార్థనలో "భూమి మీద" అను మాటల ప్రయోగంలో ఆయన భూ సంబంధుల వలె నిమిత్తప్రాణి కాదనియు, యీ భూమిపై మహాకార్యమును సాధించుటకై యిచటికి అరుదెంచిన వాడనియు తేటతెల్లమౌతుంది. ఈ భూమి పుట్టుక మునుపు తానున్నాడనియు అనగా స్థల, కాల, ప్రభావసంభవుడు కాదనియు సృష్టికి పూర్వమే దివ్య మహిమతో తాను స్వయంభవుడై వున్నట్లు అర్థమగుచున్నది. "అబ్రహాము లేనప్పుడు నేనున్నాను" అను యీ దైవోక్తిలో తాను నిత్యుడనియు! అనాది జీవుడనియు, కాలమునకు నిత్య సమకాలికుడనియు, కాలములో అవతరించిన వాడనియు ఆయన బోధించినాడు. కాలము యొక్క ప్రతి భాగమునకు భూత, వర్తమాన, భవిష్యత్తులను మూడు ముఖాలున్నాయి. అనగా జరిగిపోయినది, జరుగుచున్నది, జరుగబోవునది అను యీ మూడు పేటలతో కాలమనే తాడు అల్లబడుతూ వుంది. అబ్రహాము యేసు కాలమునకు ముందటివాడు. అనగా యేసునకు అబ్రహాము భూతకాలమునకు చెందినవాడు. ఐనను "అబ్రహాము లేనప్పుడు నేను ఉంటిని" అని, చెప్పక "అబ్రహాము లేనప్పుడు నేను వున్నాను" అని చెప్పుటలో కాలమంతయు ఆయనకు నిత్యప్రస్తుతం అని ప్రకటించాడు.

"మీరు క్రిందివారు, నేను పైనుండు వాడను; మీరు యీ లోక సంబంధులు, నేను యీ లోక సంబంధుడను కాను... నేను ఆయనని మీరు విశ్వసించని యెడల, మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదుదని వారితో చెప్పెను" (యోహాను 8:23,24). పై వాక్యములో నేను దేవుడను అనే అర్థము కరతలామలకంగా వుంది. ఈ మాటలను యూదులు అంగీకరింపలేకపోయారు. ఈ అభిభాషణను దైవదూషణగా యెంచి ఆ మాటలను బట్టియే ఆయనను సిలువ వేసినారు. తాను దేవుడనని యేసు చెప్పకుండినను లేదా నీవు దేవుని కుమారుడవా అని అడిగినప్పుడు కాదు అని చెప్పినను. ఆయనకు సిలువ మరణం ఉండేదికాదు. కాని అలాగు యేసు చెప్పిన యెడల అది అసత్యమై యుండెడిది. "మీరు ఆయనను యెరుగరు నేను ఆయనను యెరుగుదును; ఆయనను యెరుగనని నేను చెప్పిన యెడల మీ వలె నేనును అబద్ధికుడనై యుందును" (యోహాను 8:55) అని చెప్పాడు. ఇవి భావగర్భితమైన వాక్కులు. యేసు సత్యమును చెప్పక మానలేదు, అబద్ధము యెన్నడును చెప్పలేదు. తెలిసిన సత్యమును చెప్పకుండుటయు అబద్ధమనియే ఆయన నుడివినాడు. "మీ తండ్రియైన అబ్రహాము నాదినము చూతునని మిగుల కుతూహలపడెను; అది చూచి సంతోషించెను" (యోహాను 8:56) అనెను. చరిత్రలో క్రీస్తుకు పూర్వం దాదాపు రెండువేల సంవత్సరాల నాటి అబ్రహాము క్రీస్తు దినమును చూచుటకై మిగుల కుతూహలబడెను. చూచి ఆనందించెను అనుటలో అప్పటికే క్రీస్తు లేని యెడల లేని క్రీస్తును గాని ఆయన రక్షణ దినమును గాని అబ్రహాము ఎలాగు చూచి వుండగలడు? అనగా క్రీస్తును అబ్రహాము యెరుగునన్న మాటే గదా. తన విశ్వాస దృష్టితో అబ్రహాము అనాది క్రీస్తును చూచినాడు.

**సృష్టికి పూర్వమందుండిన వాడు :**

యోహాను తన సువార్త తొలి పలుకుగా "ఆది యందు వాక్యముండెను; ఆ వాక్యము దేవుని యొద్ద వుండెను; ఆ వాక్యము దేవుడై యుండెను" అని చెప్పుటలో అనాది క్రీస్తును గూర్చియే ప్రకటించినాడు. ఈ మాటలలో క్రీస్తు తొలిదొల్త అనాది స్వరముగాను ఆ పిమ్మట అనాది కుమారునిగాను ఆ పిమ్మట అనాది దేవునిగాను సూచింపబడినాడు. "ఆ వాక్యము శరీరధారియాయెను" అను వాక్యములో ఒక అంతరార్థము వున్నది. అవతారము నందు అప్పటికిలేని కుమారనామమున యేసుక్రీస్తు నందు దేవుడు మూర్తీభవించలేదు. అనగా కుమారుడు అను మూర్తి అవతారము నందు సృష్టింపబడలేదు. అనాధి నుండి యున్న కుమారుడే యేసుక్రీస్తుగా ప్రత్యక్షుడైనాడు. అదే విధముగా అవతారానంతరము దేవుని కుమారుడును క్రీస్తు అంతర్ధానము కాలేదు. ఆయన అనంతుడై నిత్యము వున్నవాడు. వాక్యము శరీరధారి కాకుండిన యెడల క్రీస్తు లేకుండ వుండునా?" ముమ్మాటికి కాదు. తన నిత్యము నందు ఆయన దేవుని కుమారుడుగా ఆద్యంతరహితుడై వున్నాడు. రెండువేల సంవత్సరములకు ముందు బెత్లేహేములో సాక్షాత్కరించిన దైవావతారము యీ అనాది క్రీస్తు చారిత్రక యేసుగా అవతరించినాడు. అందులకే అపోస్తలులు తమ సువార్త ప్రకటన యందు "యేసు క్రీస్తు" అని ఘంటాపథంగా బోధించేవారు. కేవలము యేసును గూర్చి మాత్రము బోధించినను లేక కేవలము క్రీస్తును గూర్చి మాత్రమే బోధించినను అపోస్తలిక సంఘమునకు హింసలుండేవి గావు. ఈ నజరేయుడైన యేసే అనాది క్రీస్తు అని ప్రకటించుట చేతనే హింసింపబడినాడు.

దేవుడు ఆదామును తన పోలికలో, తన స్వరూపము నందు సృష్టించెను. దేవుని పోలిక యనగా నేమి? ఆయన స్వరూపమెట్లుండును? ఒక తండ్రి యొక్క పోలికయైనను అతని స్వరూపమైనను అతని చిత్రపటములో ఛాయగా మాత్రము చూపించగలము. చివరకు అద్దములో కనబడు తన రూపము, ప్రాణరహితమై పార్శ్వికమై, అసంపూర్ణమై యుండును. ఒక విధముగా తాను చేయునదంతటిలో, చెప్పునదంతటిలో అతని వ్యక్తిత్వము కొంత చూపట్టినను అతని సజీవపోలిక, అతని సజీవ స్వరూపము అతని కుమారుడే గదా? అదే విధముగా దేవుడు నరుని తన పోలికలో చేసెను అనగా అనాది క్రీస్తు రూపముననే చేసెను. అనగా తన నిత్యకుమారుని రూపమున యీ భూమిపై జీవించుటకు మానవుని సృష్టించెను. తొలి మానవుడు యీ నేలపై కాలు మోపినప్పుడు అతడు క్రీస్తు స్వరూపి. పాపము వలన ఈ దివ్యరూపము మరుగైపోగా మానవుడు తన స్వరూపమును వెదుకుకొనుచు ఒకసారి తానొక కోతిననియు, మరొకసారి తానే దేవుడననియు, ఇంకొకసారి తానొక నీడ మాత్రమే యనియు చెప్పుకొనుచు లోకభ్రిమ్మరియై యుండగా అతనిని కనుగొనుటకే అనాది క్రీస్తు చరిత్రలో అవతరించినాడు.

"నా గొర్రెలు నా శబ్దము వినును. నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును" (యోహాను 10:27) అని యేసు చెప్పుటలో మానవుని యొక్క ఆదిరూపము తానే గనుక ఆయన రూపములో మానవుడు తన స్వరూపమును కనుగొని ఆయనను స్వీకరింతురని ద్యోతకం చేసినాడు. భక్తుడైన పౌలు కూడ యోహాను సత్యమును వెల్లడి చేయుచు యీ విధముగా వాగొన్నాడు. "నా పిల్లలారా క్రీస్తు స్వరూపము మీ యందేర్పడు పర్యంతము యీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుతున్నది" (గలతి 4:19).

మోరియా పర్వతం మీద మానవ చరిత్రయను పొదలో చిక్కుకొన్న యజ్ఞపశువుగా అబ్రహాముకు అగుపడినవాడు, హోరేబు కొండపై మానవజాతిని పునీతము చేయు జ్వాలగా మోషేకు ప్రత్యక్షమైనవాడు, ఐగుప్తులోని ఇశ్రాయేలీయుల కుటీరములపై విమోచన రక్తముగా గోచరించినవాడు, బబులోను అగ్ని గుండములో మనుష్య కుమారుడుగా తన భక్తులతో కలిసి నడిచినవాడు యీ అనాది క్రీస్తే. ఆదిశక్తియైన వాక్యముగాను, నైతిక విప్లవ శక్తియైన ప్రవచనముగాను, ప్రబోధకశక్తియైన జ్ఞానముగాను, ప్రకృతి జీవకళయైన దివ్యతేజస్సుగాను భూమి పుట్టినది మొదలు మహత్తుగల తనమాటచే సర్వ ప్రపంచములను నిర్వహించుచున్న వాడు యీ అనాది క్రీస్తే ఆయనే ఒకనాడు రక్తమాంసములతో మానవ రక్షణార్థమై యీ పుడమిపై సాక్షాత్కరించినవాడు. చరిత్రలో ఆయన పేరు నజరేయుడైన యేసు.

**– దైవజనులు మాసిలామణి**

## గమనిక

మహిమ శబ్దం పత్రికలో ప్రచురించిన యే ప్రకటనలు అయిన ఇతర పత్రికలలో ప్రచురించినచో మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సంబంధము లేదు. మరియు మా పత్రికలో ప్రచురించే ప్రకటనలకు మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సబంధం లేదు. ప్రకటనలకు పూర్తి బాధ్యులు ప్రకటనకర్తలు మాత్రమే. దయచేసి పాఠకులు గమనించగలరు.

## ఉపమానం


# మెఫీబోషెతు

ఆయన నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు. పెంట కుప్ప మీద నుండి బీదలను పైకెత్తువాడు (కీర్తనలు 113:8).

దావీదుకు స్నేహితుడైన యోనాతాను కుమారుడు మెఫీబోషెతు. ఇతడు ఐదు ఏండ్ల ప్రాయంలో ఉండగా యోనాతాను మరణవార్త వినిన దాసి, ఇతనిని ఎత్తుకొని పారిపోతూ ఉండగా ఆమె చేతిలో నుండి క్రింద పడినందున రెండు కాళ్లు కుంటివి అయ్యెను. సౌలు కుటుంబములోని వారందరు మరణించగా అతని వంశములో మెఫీబోషెతు ఒక్కడే మిగిలెను. యోనాతాను తన యెడల చూపిన ప్రేమను బట్టి దావీదు మెఫీబోషెతును తెప్పించి అతని మరణ పర్యంతము తన బల్ల వద్దనే భోజనము ఏర్పాటు చేసెను.

మనమును మెఫీబోషెతు వంటి వారమే. పాపము వలన నిస్సహాయులమై దుఃఖము, పేదరికము అనుభవించుచున్నాము. మన యోగ్యతను బట్టి గాక యేసు ప్రభుని మధ్యవర్తిత్వము వలన మనకు రక్షణ కలిగెను. మెఫీబోషెతు రాజ కుమారులలో ఒకడైనట్టుగా రాజు బల్ల యొద్దనే భోజనము చేయుచుండెను. అతని కుంటి కాళ్ళు రాజు బల్ల క్రింద ఉండి ఎవరి దృష్టికిని కనబడుట లేదు.

మనము కూడ దేవుని బల్లవద్ద కూర్చుండుట వలన మన పాపములు ఎవరికీ కనబడకుండా, మూయబడినవి. యేసు ప్రభువు వలన మనము కూడ సంపూర్ణులుగా, పరిపూర్ణులుగా మార్చబడితిమి. మన పాపములు కనబడకుండా చేయుటకు అవి యేసు ప్రభువు రక్తములో కడుగబడవలెను. **– డా॥పి.బి.మనోహర్, 98483 63638**




ప్రేమ గల దేవుణ్ణి విడచి నీవెంత దూరం వెళ్లిపోయనా సరే నీవు తిరిగి వస్తే నిన్ను తన కౌగిలిలో చేర్చుకొనుటకు నీ దేవుడు సమర్థుడు. తప్పిపోయిన కుమారుడు తనకున్నవన్నీ పోగుచేసుకొని దూరం దేశం వెళ్ళి సమస్తాన్ని వృధా చేసుకున్నాడు. ఏదో సాధించాలనుకొని కనీసం పందుల పొట్టు కూడా సాధించలేక వైఫల్యాన్ని మూటకట్టుకున్నాడు. తండ్రియొద్దకు తిరిగిరాగానే పోగొట్టుకున్నవన్నీ పొందుకున్నాడు. తండ్రి ప్రేమ ఎంత గొప్పదంటే... తిరిగిరాబోయే కుమారుని కోసం 'ప్రశస్తవస్త్రం, ఉంగరం, పాదరక్షలు' అన్నీ సిద్ధపరిచియుంచాడు. ప్రియ మిత్రమా! అవధులు లేని క్రీస్తు ప్రేమ నువ్వు పోగొట్టుకున్నవన్నీ తిరిగి నీకు సమకూర్చిపెడుతుంది. నీకోసం తన అమూల్యమైన ప్రాణాన్నే ఇచ్చేసిన దేవుడు నీకు కావల్సినవి ఎందుకు అనుగ్రహించడు? వందల మార్గాల్లో నీ బ్రతుకును పాడుచేసుకుంటే... నిన్ను నిలబెట్టడానికి దేవునికి ఒక్క అవకాశం చాలు. తిరిగి వచ్చేయ్! **– డా॥ జాన్‌వెస్లీ**

# దీవెనకరముగా జరిగిన విబిఎస్ క్లాసులు

**రాజమండ్రి :** 2024 ఏప్రియల్ 22వ తేది నుండి 27వ తేది వరకు ప్రతి రోజు సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు స్థానిక ఐఎల్‌టిడి జంక్షన్, ఆల్‌కట్‌గార్డెన్స్ బైబిలు మిషను ఒలీవల మందిరము సంఘకాపరి రెవ.డా॥ఎన్.జె.షారోన్ కుమార్ ఆధ్వర్యములో విబిఎస్ క్లాసులు దీవెనకరముగా జరిగాయి. ఈ కార్యక్రమములో ఒలీవల మందిరము సండేస్కూల్ టీచర్ పిల్లలకు చక్కని పాటలు,





యాక్షన్ సాంగ్స్, స్కిట్స్, పప్పెట్ షోలు చేసి విద్యార్థులకు చక్కన బోధన చేసారు. పిల్లలందరు ఎంతో దేవునిని ఘనపరిచారు. ఈ క్లాసులు రెవ.ఎన్.సుదన్ షారోన్ పర్యవేక్షణలో దీవెనకరముగా జరిగింది. వచ్చిన పిల్లలకు బహుమతులు దైవజనురాలు శ్రీమతి లతా షారోన్ కుమార్ అందించి, దేవునిని మహిమపరిచారు.

దైవ సందేశాలు, రాష్ట్ర వ్యాప్తంగా జరుగు క్రైస్తవ సభల సమాచారం, చరిత్ర, సైన్సుతో కూడిన వాస్తవ సంఘటనలు, ప్రపంచ వ్యాప్త క్రైస్తవ వార్తా సమాచారం, అద్భుత సాక్ష్యములు, మిషనరీల జీవిత చరిత్ర, ఉపమానములు, ఇంకా అనేక ఆధ్యాత్మిక రచనలతో వెలువడుతున్న.....
మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక
వివరాలకు : 9959917910, 9390209376
www.mahimasabdam.com.
mahimasabdam.tv@gmail.com

# అర్జెంటుగా కావలెను



**ఆత్రేయపురంలో పెంతెకొస్తు దేవుని మందిరం**
**(సువార్త ప్రార్థన మందిరములో)**
**అసిస్టెంట్ పాస్టర్‌గా పనిచేయుటకు**
**బైబిల్ ట్రైనింగ్ పొంది అనుభవము కలిగిన**
**చక్కటి కుటుంబ వ్యవస్థ కలిగిన దైవసేవకులు కావలెను.**

**వాచ్‌మెన్ కావలెను**
గెస్ట్ హౌస్ మరియు చర్చ్ దగ్గర
కుటుంబముతో ఉండే వాచ్‌మెన్ కావలెను

**ఆకర్షణీయమైన జీతం**
**నివాస వసతులు మొదలగునవి ఇవ్వబడును.**

వివరములకు : 99487 12409, 98668 89892


## దీవెనకరముగా జరిగిన
# ఉపవాస ఉజ్జీవ మనోహర పండుగలు



2024 ఏప్రియల్ 26,27 తేదీలలో ఉ॥ 11 గం॥ల నుండి రా॥ 7 గం॥ల వరకు ధవళేశ్వరం, కాటన్‌పేట, జీవముగల దేవుని ఆలయంలో సంఘకాపరి దైవజనురాలు రెవ.డా॥విజయకుమారి గారి ఆధ్వర్యములో ఉపవాస ఉజ్జీవ మనోహర పండుగలు దీవెనకరముగా జరిగాయి. ఈ పండుగలలో పాస్టర్ జోసఫ్ గారు అధ్యక్షులుగా వ్యవహరించగా పాస్టర్ మెతూషెలా దాస్ గారు స్తుతి ఆరాధన చేసారు. పాస్టర్ క్రిసోస్టమ్ గారు, పాస్టర్ తిమోతి గారు అద్భుతమైన వాక్య సందేశములు అందించారు. సంఘము ఎంతగానో దీవించబడ్డాము అని సాక్ష్యములతో దేవునిని మహిమపరిచారు.










ఆశతో రండి.... ఆత్మను నడిపించండి.... ఆశీర్వాదాలు పొందండి

.......దేవుని మందిరమును ఆనందముతో ప్రతిష్ఠించిరి. ఎజ్రా 6:16

## ధవళవర్ణుడు అపొస్తలిక్ మందిర
# పునః ప్రతిష్ఠ ఆరాధన

**05** మే 2024, ఆదివారం
సాయంత్రం 6 గం॥లకు

ALN బ్లోసమ్ స్కూల్ దగ్గర, సిరి క్లినిక్ వెనుక,
బాలాజీ పేట సెంటర్, బొమ్మూరు,
**రాజమహేంద్రవరం**



దైవ. తీడ రఘు గారు,
రాజమండ్రి

ప్రతి ఆదివారం
ఉద 9 గం॥లకు ఆరాధన జరుగును

ప్రతి శుక్రవారం
రాత్రి 7 గం॥లకు ఉపవాస ప్రార్థన జరుగును



దైవ. పీటర్ గారు,
విజయవాడ

అందరికీ
ప్రేమపూర్వక ఆహ్వానం



ప్రేమతో ఆహ్వానించువారు:
దైవ. విజయబాబు మరియు
ధవళవర్ణుడు అపొస్తలిక్ చర్చ్ విశ్వాసులు..
వివరాలకు : 9912917228

ప్రేమవిందు కలదు

# ఋణములేని

భూమిమీద నున్న ధనము అంతటిని ఇచ్చుటగూర్చిన మూడు ప్రాథమిక మార్గాలను గూర్చి క్లుప్తంగా మీతో పంచుకొనుటకు నన్ను అనుమతించండి. మొట్టమొదటి అడుగు దశమభాగము. దీనిని గూర్చియే నేను ఎక్కువగా మీతో మాట్లాడనుగాని, దశమభాగము అనేది ఇవ్వడమా? నేననుకుంటున్నాను ఆయన యొక్క భూమిని మనం వాడుకుంటూ ఉన్నందుకు మనమాయనకు తిరిగి చెల్లించే అద్దె అని నేను ఎంతగానో నమ్ముతున్నాను.

కీర్తనలు 24:1లో చెప్పబడిన వాటిని 1కొరింధి 10:26 నిర్ధారణ చేస్తుంది. భూమియు దాని సంపూర్ణతయు యెహోవావే. నీ దశమ భాగమును నీవు ఆయనకు ఇవ్వడం లేదు, నీ దశమ భాగమును నీవు చెల్లిస్తున్నావు. నీ దశమ భాగమును ఏమి చేస్తున్నావు? – వాన్ స్టువర్ట్ జెరాల్డ్


Regd.No.19722

నీ పలువరుస కత్తెర వేయబడినవి - పరమ 4:2

రాఫా డెంటల్

RAPHA DENTAL

GENTLE & AFFORDABLE DENTISTRY



ఆధునికంగా పళ్ళు కట్టుట, రూట్ కెనాల్ థెరపీ, సర్జరీ, ఎత్తు పళ్ళు సరిచేయుట, డెంటల్ ఇంప్లాంట్, చిగుళ్ళ వ్యాధుల చికిత్స, కాస్మొటిక్ ట్రీట్‌మెంట్ మొదలగు చికిత్సలు చేయబడును

అందుబాటు ధరలో చికిత్స చేయబడును

Dr.CHITRA CHUGANI MDS
Periodontist & Implantologist

రాఫా డెంటల్, డోర్.నెం.27-1-5, దాసరి ఆప్టీషియన్స్ ప్రక్కన, నందం గనిరాజు సెంటర్, రాజమండ్రి, సెల్ : 9000 136 977

ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను - హగ్గయి 2:19

బిషప్ జోసెఫ్స్ చర్చ్



www.bibleplacechurch.org
bibleplacerjy@gmail.com

Bible Place Church
Follow us :
YouTube

బైబిల్‌ప్లేస్
రాజమహేంద్రవరం
తూ॥గో॥జిల్లా - 533103

ఆరాధన కార్యక్రమములు
ఆదివారం
ఉ॥ 9.30 ని॥లకు
ఆరాధన
శుక్రవారం
మ॥ 12 గం॥లకు
ఉపవాస ప్రార్థన

దైవజనురాలు
పాస్టర్ సోని సునంద్ దేవరపల్లి & ఫ్యామిలీ
B.Sc., B.Ed., B.D., D.D

ప్రార్థన అవసరతలకు 95025 16403

బైబిలు భౌగోళిక పటములు

క్రైస్తవుడగు ప్రతి వ్యక్తి తప్పక తెలుసుకోవలసిన పటములు




వెల
రూ॥ 150/-

ఎస్.విజయ ప్రకాష్ సువార్తికులు
డోర్.నెం.58-24-22, సంజీవయ్యనగర్, రాజమండ్రి - 5,
సెల్: 93469 52065, 99631 26364

ఫోన్ పే & గూగుల్ పే : 70320 87752 | బుక్స్ రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడును

www.mahimasabdam.com

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రికను గత 17 సంవత్సరములుగా ప్రోత్సాహించి ప్రార్థన చేసిన పాఠకులకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీ అందరికీ వందనములు తెలియజేస్తున్నాము.

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రికకు సంవత్సరపు చందా కట్టవలసినవారు

Google Pay
PhonePe Paytm

For more information
93 90 20 93 76

PAYMENT ACCEPTED HERE

or Pay With Mobile Number
9390209376


ధవళవర్ణుడు అపొస్తలిక్ చర్చ్

కన్నీటి ప్రార్థనలు | ఆత్మీయ గీతాలు
శక్తివంతమైన స్తుతి ఆరాధన | ఉన్నతమైన ఉపదేశం

ఆదివారం ఉ॥ 6 గం॥లకు ఆరాధన
సుబ్బారావునగర్, క్వారీమార్కెట్, రాజమండ్రి

ఆదివారం ఉ॥ 8.30 ని॥లకు ఆరాధన
బాలాజీపేట, బొమ్మూరు, రాజమండ్రి

ఆదివారం ఉ॥ 11.30 ని॥లకు ఆరాధన
కడియం, కడియం మండలం



పాస్టర్ విజయబాబు
సెల్ : 99129 17228

మరనాత
ఆయన మీతో చెప్పునది చేయుడి యోహాను 2:5
దేవుడు ఫాదర్ యం.దేవదాసు అయ్యగారికి బైలుపరచిన బైబిలు మిషను
వ్యవస్థాపకులు
సెయింట్ ఫాథర్. యం.దేవదాసు అయ్యగారి జన్మస్థలం

బైబిలు మిషను, జేగురుపాడు


సండే స్కూల్
ప్రతి ఆదివారం ఉదయం 7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
ప్రతి ఆదివారం ఆరాధన
సమయం 10.00 గం॥ల నుండి 1.00 గం॥ వరకు
సోమవారం స్వస్థతశాల
ఉదయం 10.00 గం॥ల నుండి 3.00 గం॥లవరకు
మంగళవారం విజ్ఞాపన ప్రార్థనలు
సాయంత్రం 7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
శుక్రవారం సన్నిధి
ఉదయం 11.00 & సాయంత్రం 7.00 గం॥లకు
ఉపవాస ప్రార్థనలు ప్రతి నెల రెండవ శనివారం
ఉదయం 10.00 గం॥ల నుండి 3.00 గం॥ల వరకు

సంఘ వ్యవస్థాపకులు
స్వర్గీయ రెవ.యస్.విశ్వాసరావు అయ్యగారు
ఆత్మీయతల్లి శ్రీమతి రాకడరత్నమ్మ గారు

సంఘకాపరి
రెవ. యస్. మహిమరాజు
శ్రీమతి శాంతకుమారి
సెల్: 9491641679

పావురస్వరం టి.వి. కార్యక్రమములు


శుభవార్త ఛానల్‌లో ప్రతి మంగళవారం ఉ॥ 7.30 ని॥లకు
నిరీక్షణ ఛానల్‌లో ప్రతి సోమవారం సా॥ 4.30 ని॥లకు
కాంతి ఛానల్‌లో ప్రతి శుక్రవారం రా॥ 8.30 ని॥లకు
కాంతి ఛానల్‌లో ప్రతి ఆదివారం రా॥ 8.30 ని॥లవరకు
ప్రతి ఆదివారం ఉ॥ 10.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు మొదటి ఆరాధన
ప్రతి ఆదివారం రాత్రి 7 గం॥ల నుండి 9.30 గం॥ల వరకు రెండవ ఆరాధన
ఎ.పి.ప్రేయర్‌టవర్‌లో ఆరాధన జరుగును. మీకు వీలు అయితే ఒక్కసారి రండి.



బ్రదర్ విశ్వం గారు,
పసువుల ఆసుపత్రి ఎదురుగా, కోర్లమ్మపేట,
రాజమండ్రి, సెల్ : 9848571523

నీ వాక్యము నా పాదములకు దీపము - కీర్తన 119:105

వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్



వివిధ భాషలలో బైబిళ్ళు, స్టడీ బైబిళ్ళు, వ్యాఖ్యానాలు, చరిత్ర పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు, పాటల పుస్తకాలు, గోడ వాక్యాలు, గిఫ్ట్ ఆర్టికల్స్ మొదలగునవి అమ్మబడును

వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
బైపాస్ రోడ్, రాజమండ్రి - 3. సెల్ : 99892 79403

# ఘనముగా జరిగిన బైబిల్ మిషన్ సభలు



**కడియం :** 2024 ఏప్రియల్ 24, 25 తేదీలలో దినాలు జేగురుపాడు వైఎస్సార్ జగనన్న కాలనీలో స్థానిక బైబిల్ మిషను సంఘము రెవ.సిహెచ్.రత్నదీప్ ఆధ్వర్యంలో రెండు దినాలు బైబిల్ మిషన్ సభలు ఘనంగా జరిగాయి. ఈ సభలకు ముఖ్య వర్తమానికులుగా బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవ.ప్రవక్త యెషయా, రెవ.బాబు దేవదాసు, రెవ.డా॥ డి.రత్న రాజు మరియు రెవ.ఎమ్.సంతోష్ కుమార్ ఏకీభవించి ఘనమైన వాక్య సందేశాలు అందించారు. మరణమును జయించి మృత్యుంజయుడు తిరిగి లేచిన యేసు క్రీస్తు ప్రభువు నందు విశ్వాసముంచుట ద్వారా స్వస్థత మేలులు ఉపకారములను పొందుకోగలరని ఘనముగా వాక్య సందేశములను అందించిరి. ఈ రెండు దినాలు ఏకీభవించిన వందలాదిమంది విశ్వసులకు సభల నిర్వాహకులు సిహెచ్.రత్నదీప్, శ్రీమతి శ్రీవల్లి మరియు బైబిల్ మిషన్ సంఘ సభ్యులు భోజనపు ఏర్పాట్లు చేశారు.

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక
మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక E - PAPER కొరకు
మన వెబ్‌సైట్ QR CODE స్కాన్ చేసి చదువగలరు.
WWW.MAHIMASABDAM.COM

# ఘనముగా జరిగిన క్లాప్స్ ఫెలోషిప్



**పెద్దాపురం :** 2024 మే 1వ తేది బుధవారం కాకినాడ జిల్లా, పెద్దపురం మండలం, కాంద్రకోట గ్రామము నందు సిస్టర్ ఎస్.గ్రేస్ గారి చర్చ్ శ్రీమంతుడగు దేవుని సంఘములో సెక్రెటరీ రెవ.ఎమ్.సుధాకర్ అధ్యక్షతన పెద్దాపురం క్లాప్స్ ఫెలోషిప్ దేవునికి మహిమకరముగా జరిగింది. ఈ కార్యక్రమములో సిస్టర్ ఎస్.గ్రేస్ సాక్ష్యము తెలుపగా రెవ.డా॥బి.సామ్యూల్ క్రిష్టాఫర్ సాక్ష్యము తెలిపి, వర్తమానము అందించారు. అనంతరం బైబిలుమిషను గవర్నింగ్ బాడీ మెంబర్‌గా ఎన్నిక కాబడిన సందర్భముగా వారిని ఘనముగా సన్మానించారు.



రెవ.డా॥బి.సామ్యూల్ క్రిష్టాఫర్, రెవ.బ్లెస్సీ ఎలీషా కమిటీ వారి చేతుల మీదుగా సేవకులకు, సేవకురాండ్రులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమము వైస్‌ప్రెసిడెంట్ రెవ.జి.సత్యానందం ముగింపు ప్రార్థన, వర్తమానికుల ఆశీర్వాదముతో ముగిసింది. జాయింట్ సెక్రెటరీ రెవ.టి.కృపావరం, రెవ.డా॥డి.ఎస్.పి.రావు, రెవ.జి.ఆనంద్ సామ్యూల్, కన్వీనర్ బిషప్ డా॥సుకుమార్ తదితర దైవజనులు పాల్గొన్నారు.

# ఘనముగా జరిగిన వి.బి.ఎస్.క్లాస్

**కడియం :** 2024 ఏప్రియల్ 29,30 తేదీలలో ఉదయం 8 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు కడియం మండలం, బుర్రిలంక, బూలాజాన్ మెమోరియల్ సీయోను ప్రార్థన మందిరము నందు విరామ బైబిలు పాఠశాల (విబిఎస్) క్లాసులు సంఘకాపరి రెవ.డా॥బూలా రాజ్‌కుమార్ ఆధ్వర్యములో ఘనముగా జరిగాయి. ఈ క్లాసులలో సీయోను ప్రార్థనా మందిరము సండేస్కూలు విద్యార్థులు మరియు కడియం మండలంలోని ఆయా సంఘముల సండేస్కూల్ పిల్లలు హాజరయ్యారు. బ్రదర్ ఎస్.వి.ప్రవీణ్ వారి బృందము పాల్గొని పిల్లలకు యాక్షన్ సాంగ్స్, స్కిట్స్, పప్పెట్ షో ఇంకా అనేకమైన కార్యక్రమములు చేసారు. వచ్చిన పిల్లలందరికి ఉదయం టిఫెన్, భోజనం, స్నాక్స్, టీ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమములో మండలములో ఉన్న కొంత మంది దైవజనులు పాల్గొని పిల్లలకు శుభములు అందించి, దేవునిని మహిమపరిచారు.















# వాక్యమైఉన్న దేవుడు




దేవుని వాక్యము మనలను నిత్యము జీవింపచేయును. దేవుని కుమారులమైన మనము దేవునితో పాటు నిత్యము జీవించెదము. ఏలయనగా మనము అక్షయ బీజమైన శాశ్వత కాలము ఉండెడి దేవుని వాక్యము వలన జన్మించిన వారము. "మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యము మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడిన వారు" (1పేతురు 1:22). దేవుని వాక్యము ద్వారా మనము ఆయన సృష్టిలో ప్రథమ పలముగా ఉండవలెనన్నది దేవుని ఆకాంక్ష "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్పము ప్రకారము కనెను" (యాకోబు 1:18). దేవుని వాక్యము ఎన్నడునూ బంధింపబడియుండలేదు, అది ఎప్పటికిని బంధింపబడబోదు. ఈ సృష్టిలోని ఏ శక్తికిని ఆ సామర్థ్యము లేదు. ఆ వాక్యము నిమిత్తమై అనేకులు బంధింపబడి, అనేక శ్రమలు పొందుదురు కాని దేవుని వాక్యము బంధింపబడదు. "ఆ సువార్త విషయమై సంకెళ్లతో బంధింపబడి శ్రమపడుచున్నాను, అయిననూ దేవుని వాక్యము బంధింపబడియుండలేదు'' (2తిమోతి 2:9).

పాపమున్న చోట దేవుని వాక్యముండదు మరియు దేవుని వాక్యము ఉన్న వారిలో దేవుని ప్రేమ నిలిచియుండును. ''ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా సంపూర్ణమాయెను'' (1యోహాను 2:5). తనలో పాపము లేదని చెప్పుకొనే వారిలో దేవుని వాక్యము ఉండదు. ఎందువలన అనగా అతడు దేవునిని అబద్ధికునిగా చేసియున్నాడని వాక్యము స్పష్టము చేయుచున్నది. ''మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము. మరియు ఆయన వాక్యము మనలో ఉండదు'' (1యోహాను 1:10). దేవుని వాక్యము సత్యము, అవి పుటము పెట్టబడినవి అనగా సత్యమును బుజువు పరచునవి. (Every Word of God Proves True) ఆయనను అనగా దేవుని వాక్యమును ఆశ్రయించిన వారికి ఆయన కేడెముగా ఉండి సంరక్షించును. "దేవుని మాటలన్నియు పుటము పెట్టబడినవే. ఆయనను ఆశ్రయించు వారికి ఆయన కేడెము'' (సామెతలు 30:5) అని జ్ఞానియైన సొలోమోను అనుభవ పూర్వకముగా వ్రాయుచున్నాడు. ఇట్టి అమూల్యమైన దేవుని వాక్యము ఆయన కుమారులమైన మనకు ఆయన యిచ్చిన స్వాస్థ్యము.

ప్రియులారా! బైబిలు రూపములో ఉన్న ఈ శక్తివంతమైన ఈ దేవుని వాక్యమును మనము తగు రీతిలో వినియోగించుకొనవలసిన వారమై ఉంటున్నాము. మనము దేవుని మాటలను "శ్రద్ధ"గా విని వాటిని గైకొనిన యెడల ఈ భూమిపై మనంత ఆశీర్వాదకరమైన వారు ఉండరు. ''నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని... ఆయన ఆజ్ఞలన్నింటిని అనుసరించి నడుచుకొనిన యెడల... భూమి మీదనున్న సమస్త జనులకంటే నిన్ను హెచ్చించును" (ద్వితీ 28:1). "మీరు నా మాట శ్రద్ధగా విని, నా నిబంధనను అనుసరించి నడచిన యెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాధ్యమగుదురు" (నిర్గమ 19:5). (You shall be pecular truser unto me). మనము దేవుని వాక్యము వలన దేవ స్వభావము నందు పాలివారమగుదుము. "దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని దేవ స్వభావమునందు పాలి వారగునట్లు వాటిని అనుగ్రహించెను" (2పేతురు 1:4). దేవుని వాక్యము దేవుడు సృజించిన ప్రతి ఆహార వస్తువును పవిత్రపరచును. ఏలయనగా దేవుడు. సృజించిన ప్రతి వస్తువును మంచిది. ''ఏదియు నిషేదింపదగినది కాదు. ఏలయనగా అది దేవుని వాక్యము వలనను, ప్రార్థన వలననూ పవిత్ర పరచబడుచున్నది" (1తిమోతి 4:5).

ప్రియులారా! దేవుని వాక్యము మన యొద్దకు ఏరీతిగా వచ్చినను, అది ఒకరి బోధ ద్వారానే గానీ, ఏదైన ఒక పత్రిక ద్వారానే గాని మరియే రకమైన స్వరము ద్వారానే గాని మన యొద్దకు వచ్చినప్పుడు అది మనుష్యుల వాక్యమని, లేదా మనుష్యుల మాటలని మనము తలంచకూడదు "మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు అది మనుష్యుల వాక్యమని యెంచక, అది నిజముగా ఉన్నట్లు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక... ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగచేయుచున్నది" (1థెస్స 2:18) మరియు దేవుని వాక్యము మనకు దొరకని కరువు దినములు త్వరలో సంభవించనైయున్నవి. "రాబోవు దినములలో దేశములో నేను క్షామము పుట్టింతును. అది అన్నపానములు లేకపోవుట చేత కలుగు క్షామము కాక, యెహోవా మాటను వినక పోవుట వలన కలుగు క్షామముగా ఉండును" (ఆమోసు 8:11). కనుక దేవుని వాక్యము అనే ఈ పరలోకపు మన్నా మనకు విరివిగా దొరుకుచున్న ఈ దినములయందే అత్యాశక్తులమై సమస్త విధమైన జ్ఞానముతోను మనలో సమృద్ధిగా సమకూర్చుకొనెదము. సంగీతములతోను, కీర్తనలతోనూ, ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచూ, బుద్ధి చెప్పుచూ కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు సమస్త విధమైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలస్సీ 3:16).

ప్రియ విశ్వాసులారా! ఫిలిప్పీ 2:14-16లో పౌలు భక్తుడు చెప్పినట్లుగా మనము అనింద్యులును, నిష్కళంకులమైన దేవుని కుమారులుగా జీవించుటకు ఈ జీవ వాక్యము చేత పట్టుకొని సణుగుటయు, సంశయించుటయు మాని, లోకమందు జ్యోతుల వలె ప్రకాశించుటకు త్రియేక దేవుడు మనకు సహాయము చేసి తన ఆత్మతో మనలను నడుపును గాక! యేసే ప్రభువు, ఆమెన్. **- బ్రదర్ పి.సుజన్ కుమార్**

**(1వ పేజీ తరువాయి)** (A Rhema is a verse or portion of Scripture that the Holy Spirit it brings to our attention with application to a current situation or need for Direction).

1. మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాక దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట (Rhema) వలన జీవించును (మత్తయి 4:4).
2. వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట (రేమా) వలన కలుగును (రోమా 10:17).
3. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యొదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యము (రేమా)తో ఉదకస్నానము చేత దానిని పవిత్ర పరచి, పరిశుద్రపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను (ఎఫెసి 5:27).
4. నాయందు మీరును, మీయందు నా మాట (రేమా)లును నిలిచియున్నయెడల మీకేది యిష్టమో అడుగుడి (యోహాను 15:7).
5. సీమోను - యేలినవాడా, రాత్రంతయూ మేము ప్రయాసపడితిమిగాని మాకేమియు దొరక లేదు. అయిననూ నీ మాట (రేమా) చొప్పున వల వేతునని ఆయనతో చెప్పెను (లూకా 5:5).
6. ఇదిగో ప్రభువు దాసురాలను నీ మాట (రేమా) చొప్పున నాకు జరుగును గాక (లూకా 1:38).
7. అరణ్యములో ఉన్న జెకర్యా కుమారుడైన యోహాను నొద్దకు దేవుని వాక్యము (రేమా) వచ్చెను (లూకా 3:2).
8. యోహాను నీళ్లతో బాప్తీస్మమిచ్చెను గాని మీరు పరిశుద్దాత్మలో బాప్తీస్మము పొందెదరని ప్రభువు చెప్పిన మాట (రేమా) నేను జ్ఞాపకము చేసుకొంటిని (అపో.కా. 11:16).

దేవుని వాక్యము (లోగోన్)ను మనము అనుదినము ధ్యానించుచూ, ఆ వాక్యము (రేమా) ద్వారా పరిశుద్దాత్ముడు మనల్ని తగిన మార్గములో నడుపునట్లు తండ్రిని వేడుకొనవలయును. తద్వారా అనేక మర్మములు మనకు బయలుపరచబడి, గొప్ప అద్భుత కార్యములను మనము చవి చూచి లోకమందు ఆయనకు సాక్షులముగా నిలువగలము. అందుచేతనే పౌలు దేవుని వాక్యము రెండంచులుగల ఖడ్గము (లోగోన్ మరియు రేమా) అని తెలియపరచుచున్నాడు. "దేవుని వాక్యము బలముగలదై యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను, మూలుగను విభజించుమట్టుకు దూరుచూ, హృదయము యొక్క తలంపులను, ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ 4:12). దేవుని వాక్యము శరీరమందున్న అనారోగ్యమును అవి ఎంతటి క్లిషమైన అనగా యెముకలో ఉన్న మూలుగను సహితము విభజింపగల శక్తి గలది. అసామాన్యమైన కార్యములు, అసాధ్యమనుకొను కార్యములు సాధ్యపరచగల సామర్థ్యము దేవుని వాక్యమునకు గలదు. హృదయములోని తలంపులను, ఆలోచనలను శోధించుచూ అవి సామాన్య మానవుల జ్ఞానమునకు అందని రీతిలో అద్భుతములు, అసామాన్య కార్యములు జరిగింప సామర్థ్యము దేవుని వాక్యమునకు కలదు. దేవుని మాట మన బ్రతుకులలో శరీర, మానసిక రోగముల నుండి బాగు చేయు రెండంచులు గల వాడియైన ఖడ్గము మాత్రమే గాక అది మన శత్రువైన అపవాదిని, వాని తంత్రములను ఎదురించు శక్తిగలవారమైయుండునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచములోని ఆత్మ ఖడ్గము. "మరియు రక్షణయను శిరస్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి (ఎఫెసి 6:17).

APOSTOLIC FELLOWSHIP MINISTRIES
ఆయన నాకు అజ్ఞాపించినట్లు నేను ప్రవచింపగా జీవాత్మ వారిలోనికి వచ్చెను
వారు సజీవులై లేచి లెక్కింప శక్యము కాని మహాసైన్యమై నిలిచిరి. యెహెజ్కేలు 37:10

అపొస్తలుల ప్రవక్తల పాఠశాల
SCHOOL OF APOSTLES AND PROPHETS
2024 మే 13 నుండి 18 వరకు
కేవలం 6 రోజులు మాత్రమే
ప్రతి రోజు ఉదయం 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు (మొత్తం 21 తరగతులు)
INTENSIVE COURSE
ఇది దేవునిచే నియమించబడిన సమయం
అపొస్తలిక్ చర్చ్, గాడాల, రాజమండ్రి.

భోదన అంశములు :
మీరు గతములో వలె ఇక ఉండరు
★ శిష్యత్వపు శిక్షణ , నాయకత్వపు లక్షణములు, దేవుని పిలుపు, దేవుని చిత్తము.
★ పరిశుద్ధాత్మ నింపుదల మరియు వరములు పొందుట, ఉపయోగించుట.
★ ప్రత్యక్షపు గుడారము, క్రొత్త నిబంధన యాజకత్వం, సువార్తీకరణ.
★ వాక్య సత్యస్థాపన మరియు అపొస్తలుల భోధ, పునాది, పంచవిద పరిచర్యలు.
★ అపొస్తలుల ప్రవక్తల పరిచర్య మరియు పిలుపును గూర్చిన ప్రత్యక్షత.


కడవరి ఉజ్జీవం కొరకు దేవుడు ఒక శక్తివంతమైన మహా సైన్యము లేపుచున్నాడు
భారతదేశంలో రానున్న ఉజ్జీవం కొరకై అపొస్తలులు, ప్రవక్తలను, సేవకులను పిలుచుచున్నాడు



అన్ని తరగతులు పాలుపొందిన వారికి సర్టిఫికేట్ బహుకరించబడును.
భోజన మరియు స్త్రీ, పురుషులకు వేరువేరు వసతులు కలవు
ఫీజు రూ - 1000/-
ఇప్పటి వరకు 1000 మందికి పైగా తర్ఫీదు పొందారు
19th Batch
వివరములకు :
పాస్టర్. కళాధర్ : 9492584099
బ్రదర్. సుగంధ రత్నం : 9959198386
పాస్టర్. ఫిన్ని అభిషిక్త : 7569140088



వాక్యోపదేశకులు : పాస్టర్. టైటస్ బాబు గారు
వాక్యోపదేశకులు : అపొ.డా. ఎ. జాషువా పట్టాభి గారు
క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియైయుండగా అపొస్తలులును ప్రవక్తలును, వేసిన పునాది మీద మీరు కట్టబడి ఉన్నారు. ఎఫెసీ 2:20
నిర్వహణ : అపొస్తలిక్ ఫెలోషిప్ మినిస్ట్రీస్, రాజమండ్రి సెల్ : 9390339370



# కథ చెప్పడము యొక్క ప్రాముఖ్యత దాని ప్రభావము

## IMPORTANCE AND IMPACT OF STORY TELLING

విరామ బైబిలు పాఠశాల (VBS)లో బైబిలు విషయాలను కథగా చెప్పడము మరియు మిషనరీ జీవిత చరిత్రలు ఈ రెండూ శక్తివంతమైన పద్ధతులు. ఇవి బాలలు, యువకుల జీవితంలో బలమైన ముద్రవేస్తాయి. ఈ సాధారణమైన సరళమైన సమగ్రమైన విధానము యొక్క ముఖ్యోద్యేయము ఏమిటంటే – వినేవారు దాని ప్రకారము నడుచుకోవడం, ఆలోచించడం, సరియైన నిర్ణయం తీసుకునేలా ప్రోత్సహించడం. బాలల నేర్చుకున్న కథలు వారి తల్లిదండ్రులతో పంచుకుంటారు. వారు ఇరువురు బలపడతారు. ఈ విధమైన సమాచార మార్పిడి ప్రతిఫలం కలిసి ఒకరి నుండి ఒకరు నేర్చుకుంటారు. అర్ధవంతమైన జీవితాలు జీవిస్తారు. కథలు చెప్పడం ద్వారా సత్యాలను ప్రచారము చెయ్యవచ్చు. ప్రజల జీవితాలు మీద ప్రభావము చూపించవచ్చు. చాలా మందిలో పరివర్తన తేవచ్చు. 2సమూయేలు 12:1–10 వాక్యభాగములో నాతాను ప్రవక్త దావీదుకు ఒక అద్భుతమైన కథ చెప్పిన సంఘటనను మనము అధ్యయనం చేసి కథ చెప్పడం మనుష్యుల మీద ఎంత శక్తివంతముగా పనిచేస్తుందో, ఎంత ప్రభావము చూపుతుందో పరిశీలిద్దాం.

**1.ఒక సత్యాన్ని విశదీకరిస్తుంది (Communicate the Truth) (2సమూ 12:7–12) :**

దేవుడు దావీదును తన హృదయానుసారుడైన వ్యక్తి అని చెప్పాడు (1సమూ 13:14). అయితే బైబిలు ఇలా కూడా చెబుతుంది. మీ పాపము మిమ్మును పట్టుకొనును (సంఖ్యా 32:23). కనుక దేవుడు నాతాను ప్రవక్తను పంపించి దావీదుకు ఇలా చెప్పించాడు. నేను నిన్ను రాజుగా పట్టాభిషేకము చేసితిని ...నీవు యెహోవా మాటను ఏల తృణీకరించితివి (2సమూ 12:7,9) తర్వాత దేవుడు ఇలా చెప్పాడు. నీవు నన్ను లక్ష్యము చేయలేదు. ...కనుక నీ యింటివారికి సదాకాలు యుద్ధములు జరుగును. (2సమూ 12:10–12). ఆ రోజు నుండి దావీదు కుటుంబాన్ని విషాదము, ఉపద్రవము వేధించాయి. దేవుని ప్రమాణాలు ఎప్పుడూ మార్పుచెందవు. నీ ఇష్టానుసారముగా ప్రవర్తించడంగాని, రాజీపడడంగాని కుదరదు.

**2. చెడును సున్నితముగాను, సమర్ధవంతముగాను ఎదుర్కొంటుంది (Confront the Evil Graciously and Effectively) (2సమూ 12:1–6) :**

ఒకవేళ నాతాను ప్రత్యక్షముగాను, ఖండిస్తూ దావీదును ఎదుర్కొనియుంటే అతని జీవితమే ప్రమాదములో పడి యుండేది. దావీదు యొక్క వ్యభిచారము, హత్యను అతనితో మాట్లాడటానికి కథతో మొదలుపెట్టాడు. ఈ విషయాన్ని పరిష్కరించడానికి దేవుడు నాతానుకు సూక్ష్మబుద్ధి అనుగ్రహించాడు (2సమూ 12:1–6). అప్పుడు దావీదు ఏంచేశాడు. కథలో ప్రదర్శించబడిన అన్యాయమైన మరియు క్రూరమైన ప్రవర్తనకు ప్రతి స్పందనగా దావీదు కోపగించుకున్నాడు. అప్పుడు నాతాను ఆ మనుష్యుడవు నీవే అని చెప్పెను (2సమూ 12:7).

**3. హేతుబద్ధంగా ఆలోచించడానికి వివేచించడానికి అవకాశం కలుగజేస్తుంది (Create a Space to Reason and Realize) (2సమూ 12:5,6,12) :**

దావీదు తన పాపాన్ని దాచాడు అయినా మానసికంగా వేదన అనుభవిస్తున్నాడు. దాని ప్రభావము తన శరీరంలో, మనస్సాక్షి మీద పడింది (కీర్తనలు 32:3). ఇప్పుడు ఈ కథ దావీదు హృదయాన్ని సిద్ధం చేసింది. మన ముఖాముఖి ఒక జీవితాన్ని కట్టడానికి నడిపించాలి. దానికి హేతువును అతడు కనుగొనాలి. ఆలోచించాలి. పశ్చాత్తాపపడాలి. పరిష్కారం కనుగొనాలి. మన ఆత్మ దేవునితో ఇతరులతో మన మనస్సాక్షితో తెగిన సంబంధాలు పునరురుద్ధరించుకోవాలి.

**4. తప్పిపోయిన స్థితిని, పాపమును ఒప్పింపచేస్తుంది (Confession of the Sin and Set Back) (2సమూ 12:13) :**

దావీదు పరిశుద్ధాత్మ చేత ఒప్పించబడి తన పాపాన్ని గ్రాహ్యం చేసుకున్నాడు. తన హృదయము మెత్తబడడంతో తన పాపాన్ని ఒప్పుకున్నాడు – నేను పాపము చేసితిని (2సమూ 12:13). మనము సాకులు చెబుతూ, ఇలా జరగడం సాధారణమే అని సమర్ధించుకుంటూ ఉన్నంతకాలము దేవుడు మన కొరకు ఏమి చేయలేడు. అయితే మనము పాపమును ఒప్పుకున్న క్షణములోనే ఆయన మనలను క్షమిస్తాడు – ఆయన నమ్మదగినవాడు కనుక మన పాపాలను క్షమిస్తాడు (1యోహాను 1:9; కీర్తనలు 51:1–7). అతని విరిగినలిగిన హృదయముతో చేసిన ప్రార్ధనలో తన పశ్చాత్తాపము సమకూర్చబడుట ప్రతిబింబిస్తుంది. నన్ను కరుణించు నా అతిక్రమములు తుడిచివెయ్యి. నీ దృష్టియెదుట చెడుతనము చేసి యున్నాను. నన్ను శుద్ధిచెయ్యి. నేను అప్పుడు హిమముకంటే తెల్లగా ఉంటాను. ఇది అద్భుతముగా లేదా!

**5. ప్రాపంచిక దృక్పధంలో నమ్మకంలో మార్పు వస్తుంది (Change the World View and Belief) (2సమూ 12:11,12) :**

దేవుడు రహస్య పాపాలను సంధిస్తాడు – నా మాట ఆలకించుము. ...నేను నీకు అపాయము పుట్టింతును... కథ వలన మనం నేర్చుకునేది ఏమిటంటే – పశ్చాత్తాపము ద్వారా అపరాధ భావననుండి విడుదల పొందుతాడు. దేవునికి ఇష్టమైన జీవితము జీవిస్తూ, సమాజానికి ఉపయోగకరముగా ఉండ గలడు. కొన్నిసార్లు వ్యక్తులు దాచబడిన, ఒప్పించబడని పాపములతో జీవిస్తారు. దానికి కారణముగా వారి భౌతిక, ఆధ్యాత్మిక, భావోద్రేక, ఆరోగ్యపరముగా, మానసిక పురోగతికి అడ్డంకిగా ఉంటాయి. కథలు ఆలోచింపజేస్తాయి. ప్రాపంచిక దృక్పధము, దృష్టికోణము, విలువల విధానము మారుస్తాయి. దేవుడు అన్ని చోట్ల ఉన్నాడు, ఆయన నుండి ఏదీ తప్పించుకోలేదు అని అవి ప్రదర్శించి చూపుతాయి. దాచబడిన అపరాధములకు శిక్ష తప్పదుకాని, నూతన ప్రారంభానికి అవకాశము ఉందనే దేవుని దయగల వర్తమానమును కథ తెలియజేస్తుంది (లేవి 20:10).

**6. సత్ప్రవర్తనను వృద్ధిచేస్తుంది విశ్వాసాన్ని రూపొందిస్తుంది (Cultivate Character and Faith Formation) :**

కీర్తనలు 15లో ఈ విధముగా చేస్తే “అతడు ఎన్నడు కదల్చబడడు” అని కీర్తనను ముగిస్తున్నాడు – పాటించవలసిన ఆ విషయాలు ఏమిటి? యదార్ధమైన ప్రవర్తన కలిగి నీతిననుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకువాడే (కీర్తనలు 15:2). దావీదు యొక్క నూతన ప్రారంభము గొప్ప ప్రభావము కలిగించింది – దావీదు దేవుని సంకల్పము చొప్పున తన తరము వారికి సేవచేసి నిద్రించెను (అపో.కా. 13:36). దేవుడు దావీదు మీద ఆమోద ముద్ర వేశాడు.

కథ చెప్పడం ఒక మాధ్యమము, ఒక మార్గము. దీని ద్వారా నైతిక విలువలు, హేతుబద్ధంగా ఆలోచించి వాస్తవాలను తెలియజేయవచ్చు వాస్తవికంగా చూస్తే కథచెప్పడం చాలా ప్రభావవంతమైన సమాచారాన్ని వ్యాప్తి చేసే సాధనము. దీని ద్వారా దేవుని యొద్దకు నడిపించబడతారు. ఇతరులకు దేవుణ్ణి పరిచయం చేస్తారు. – బ్రదర్ కె.అగస్టీన్ మార్క్







Edited, Printed & Published by G. Nageswara Rao, On behalf of Mahima Sabdham Imprints, 73-4-1, Narayanapuram, Rajahmundry. Cell : 93902 09376